JET16-3-TE

# కష్టకాలంలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? కార్యక్రమం-3.

అనౌన్సర్: ఈ రోజు జాన్ ఆంకర్ బర్గ్ షో లో జీవితంలో ఆశ్చర్య కార్యాలు జరుగుతాయి. ఈ రోజు ఆరోగ్యంగా ఉంటే, రేపు మీకు మరణాంతకమైన వ్యాధి ఉన్నదని డాక్టర్ చెప్పవచ్చు. విపత్తులు, వాతావరణం, నేరాలు, రోగాలు మన జీవితాల్ని ఒక్క క్షణంలో మార్చివేయ గలవు. అలాంటప్పుడు దేవుడు ఎక్కడున్నాడని ప్రజలు అడగవచ్చు. వీళ్ళు, వారికంటే ఎక్కువ బాధలు అనుభవించిన వారి వద్దనుండి జవాబులను కోరుతున్నారు. ఈ రోజు, ఇలాంటి ఇద్దరి కథనాల్ని వినండి.

జాని ఎరిక్సన్ టడా. పదిహేడేళ్ళ వయసులో ఈత కొడుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో వెన్నెముక విరిగి పక్షవాతం వచ్చింది. గత యాభై ఏళ్ళుగా చక్రాల కుర్చీలోనే కూర్చుని ఉన్నది. దానిపైన, చాతి కేన్సరు రాగా ప్రతీదినం విపరీతమైన నొప్పితో బాధపడుతుంది. మూడి బైబిలు ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు డా. మైకేల్ ఎస్లె కి భరించలేనంత వీపు నొప్పి రావడంతో ఆపదవికి రాజీనామా చేశాడు. చాలా సార్లు ఆపరేషనులు చేసి. డిస్క్ లన్నిటినీ డాక్టర్లు పూర్తిగా తొలగించి వేసి, ప్రాణాలు కాపాడేందుకు వెన్నెముకలోని ఎముకలన్నిటినీ కలిపారు. ఇప్పుడు బ్రెంట్ వుడ్, టేనేస్సి లో బైబిలు సంఘములో ప్రధాన పాస్టరుగా పనిచేస్తున్నాడు కానీ, విపరీతమైన నొప్పితో బాధపడుతున్నాడు. వీరిద్దరూ. కష్టాల్లో దేవుడు ఎక్కడ ఉన్నాడనే ప్రశ్నకు ఈ రోజు జవాబిస్తారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షోలో మాతో కలుసుకోండి.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. నా పేరు జాస్ ఆంకర్ బర్గ్. కార్యక్రమమును చూస్తునందుకు వందనములు. మీరు విన్నట్లుగా మన అతిదులుగా డా. మైకేల్ ఎస్లె, డా. జాని ఎరిక్సస్ టడాలు మనమధ్యకు వచ్చారు. ఇక్కడొక ముఖ్యమైన ప్రశ్న ఉన్నది. విశ్వాసంతో అడిగిన వారందరినీ దేవుడు బాగుచేస్తాడా? మీరు వ్యాధితో అవిటితనంతో ఉంటే, లేక మరొక వ్యాధి బాదిస్తూ ఉంటే, దేవుడు ఎలా సహాయపడతాడు? బైబిలు ఏమి చెబుతున్నది? మీతో చర్చను ప్రారంబిద్దాం జాని, ఎందుకంటే, రక్షణ పొందిన మీరు మెడ ఎముక విరిగి యాబై ఏళ్ళుగా చక్రాల కుర్చీలోనే ఉన్నారు. తర్వాత మీకు చాతి కేన్సర్ వచ్చింది. వెన్నుపూసలో ఒక ఎముకలోని పగులువలన ప్రతీ రోజు నొప్పి, స్వస్థత కోసం దేవుని ప్రార్ధించారా?

జొని ఎర్కసస్ తడ: లేక్కలేనన్ని సార్లు ప్రార్ధించాను. నిజానికి, నేను మెడ ఎముక విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు, నన్ను పరామర్శించేందుకు పలువురు స్నేహితులు ఆసుపత్రికి వచ్చి. నన్ను పలకరించిన తరువాత బైబిలు గ్రంధంలో ఏ భాగాన్ని చదివి వినిపించమని వారు నన్ను అడిగేవారు. నేను యోహాను ఐదవ అధ్యాయం చదవ మంటాను. అది మనందరికీ తెలిసిన లేఖన భాగం. యెరూషలేములో బెతేస్తా అనే కోనేటి ప్రక్కన వివిధరకాల రోగులు గుంపులుగా పడి ఉండేవారు. అక్కడ ముప్పై ఎనిమిదేళ్ళ నుండి ఒకడు పదిడి ఉన్నాడు. బహుకాలం నుండి వాడక్కడ పడి ఉన్నాడని యేసు విని స్వస్త పడగోరుచున్నావా అని అడిగాడు. విజిటింగ్ హవర్స్ ముగిసిన తరువాత లైట్లు ఆర్పివేసిన తరువాత, నర్సులు వెళ్ళిపోయిన తరువాత, నేను కూడా ఆ కోనేటి ప్రక్కన ఉన్నట్లు ఊహించుకుంటాను. యెరూషలేములో బెతేస్ధ కోనేటి ప్రక్కన పడి ఉన్నట్లు – మరికొందరు పక్షవాతపు రోగుల ప్రక్కన చాపపైన పడి ఉన్నానేమో. యేసు నన్ను పట్టించుకోకుండా వెళ్లిపోకూడదని ప్రార్ధిస్తూ, వేడుకోవడం ఆయన నన్ను తాకి స్వస్తపరచాలనే ప్రార్ధన.

దాదాపు రెండు సంవత్సరాలు నేను ఆసుపత్రిలో ఉన్నాను – వాటిల్లో ఒక ఏడాది నన్ను వృద్ధుల చికిత్సా విభాగంలో పెట్టారు – ఐనా నాకాళ్ళు చేతులు బాగుపడలేదు. నేను నడవనే లేదు. ఎంతో నిరాశతో ఆసుపత్రిలోంచి బైటకు వెళ్లాను. ఆ తర్వాత నేను నా సోదరి వద్దకు వెళ్లి ఉంటున్నప్పుడు, ఒక ఉదయం క్రైస్తవ టి వి కార్యక్రమం చూస్తుండగా. వాషింగ్టన్ డిసి కి ఒక ప్రఖ్యాత ఫైత్ హీలర్ వస్తున్నాడనే వార్తను ఆ టి వి లో చూశాము. రోగాస్తులందరూ వచ్చి స్వస్థత పొందాలని వారు ఆహ్వానిస్తున్నారు. మేమిక ఆలస్యం చెయ్యదలచుకోలేదు. తర్వాతి శుక్రవారం రాత్రి మొదటి స్వస్థత సభకు హాజరయ్యాము. వాషింగ్టన్ లోని హిల్టన్ హోటల్లోకి నన్ను చక్రాల కుర్చీలో తీసుకువెళ్ళిన రోజును మరచిపోలేను. హాలు కిక్కిరిసి ఉన్నది. నన్ను చక్రాల కుర్చీ విభాగంలోకి తీసుకు వెళ్లి, తెల్లటి కర్రలు, వాకర్లు పట్టుకుని కూర్చుని ఉన్న మరో 50,60 మందితో కలిపి నన్ను కూర్చో పెట్టారు. అందరికీ ఎంతో సంతోషం.

ఫైత్ హీలర్ గంభీరంగా వేదిక పైకి నడిచి వచ్చింది. స్పాట్ లైట్ ఆమెపై నున్నది. భారీ శబ్దంతో సంగీతం, సాక్ష్యాలను, లేఖన భాగాలను చదివారు. ఆ తర్వాత, హాలులోని ఒక మూలకు స్పాట్ లైట్ తిప్పబడింది. అక్కడ ఉన్న ప్రజలు స్వస్తపడుతున్నట్లుగా కనిపించింది. తర్వాత స్పాట్ లైట్ ను మరొక మూలకు తిప్పితే అక్కడ కూడా ప్రజలు స్వస్తపడుతున్నారు. మళ్ళీ స్పాట్ లైట్ తిరిగింది. మరిన్ని చప్పట్లు, మరిన్ని సాక్ష్యాలు, మరిన్ని స్వస్తతలు. నేను చక్రాల కుర్చీ విభాగంలో ఉన్న అందరివైపు చూస్తూ, పరిశుద్ధాత్మ! ఈ ప్రక్కన మొండి రోగాల్ని కూడా కొంచం చూడమన్నాను. ఐతే స్పాట్ లైట్, చక్రాల కుర్చీ విభాగంపైకి తీరగానే లేదు.

ఒకటిన్నర, రెండు గంటల తర్వాత, వాలంటీర్లు మమ్మల్ని బైటకు తీసుకువెళ్ళారు. లిఫ్ట్ దగ్గర రద్దీ పెరగకూడదని ముందే తీసుకు వెళ్ళారు. రకరకాల రోగాలతో ఎంతో నిరాశతో, తెల్లటి కర్రలతో, వాకర్లతో చక్రాల కుర్చీలతో కూర్చుని ఉన్న 35 మందిలో నేను కూడా లిఫ్ట్ ముందు వరుసలో కూర్చున్నాను. నేను మౌనంగా

రోగుల వరుసను గమనిస్తూ, “ఈ మొత్తం సిద్ధాంతంలో ఏదో లోపం ఉన్నట్లు అనిపిస్తున్నది. ఇక్కడ ఎలాంటి రక్షకుడు, స్వస్త పరిచే దేవుడు, ఎలాంటి విమోచన కర్త స్వస్థత కోసం ప్రార్ధించే పక్షవాతపు రోగి ప్రార్ధన వినడా అని ఆలోచించాను”.

నేను మరింత నిరాశా నిస్పృహల్లోకి దిగిపోకుండా, ఇది నన్ను వాక్యంలోకి మరింతగా నడిపించింది. ఎందుకంటే ఈ దేవుడెవరని నేను తెలుసుకోదలిచాను. విశ్వాసంతో వేడుకున్న వారి ప్రార్ధనలను ఆలకిస్తానని ఆయన లేఖనాలలో చాలా చోట్ల సూచించినట్లుగా నాకు అనిపిస్తున్నది. రిగియైనవాడు సంఘు పెద్దలను పిలవాలి. వారు నూనె రాచి ప్రార్ధించాలి. విశ్వాసంతో ప్రార్ధిస్తే రోగి బాగౌతాడని యాకోబు పత్రిక చెబుతున్నది. నాయందు మీరునూ మీయందు నా మాటలను నిలిచియుంటే, మీ కేది ఇష్టమో అడుగుడి అది మీకు దొరుకును యోహాను 15:7. దేవుడు తప్పక స్వస్తపరుస్తాడని ఈ వాక్యం చెబుతున్నట్లనిపిస్తున్నది. ఐతే నా చేతులకు కాళ్ళకు దేవుని సందేశం అందుతున్నట్లు లేదు. నేను నిల్చోవడం త్వరలో మీరు చేస్తారని నా స్నేహితులకు ఫోన్ లో చెప్పేదాన్ని. దేవుడు నన్ను బాగు చేస్తాడనే విషయంలో నాకు ఎలాంటి సందేహము లేదని, దేవునికి స్నేహితులకు చూపించాలని అనుకున్నాను. ఐతే స్వస్థత రాలేదు. దేవుని వాక్యంలో నేనను కనుగొన్న సత్యం విభ్రాంతిని కలుగచేసింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:ఊ. దీన్ని గురించి బైబిలు ఏం చెబుతున్నదో పరిశీలిద్దాం. దేవుడు స్వస్తపరుస్తాడా? తప్పక స్వస్థపరుస్తాడు. అనే మీ పుస్తకంలో యెషయా 59:1 ని చూపించారు. రక్షింపక ఉండేలా యెహోవా హస్తము కురుచకాలేదు. ఆయన చెవులు మందము కాలేదు. బాగుచెయ్యగలడా లేదా అనేది కాదు, తప్పక బాగుచెయ్యగలడు. కనుక తర్వాతి ప్రశ్న, 21 శతాబ్దంలో బాగుచెయ్యగలడా? తప్పకుండా చెయ్యగలడని మీరన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేకులు దైవిక స్వస్థతను పొందారు.**

జోని ఎర్కసస్ తడ: యేసు, నిన్న నేడు నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నాడని హెబ్రీపత్రిక చెబుతున్నది గతంలో ప్రజలను స్వస్థపరచిన యేసు క్రీస్తు ఇప్పుడు ఎందుకు స్వస్థపరచడు?

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:మైకేల్ 103 వ కీర్తనలోని వచనాలు మీకు బాగా నచ్చాయి. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము, ఆయన చేసిన ఉపకారములలో దేనినీ మరువకుము. ఆయన నీ దోషములన్నిటినీ క్షమించువాడు. ఈ వాక్యము యేమని చెబుతున్నది?

డా. మైకేల్ ఈస్లి : దేవుడే మనకు స్వస్థత నిస్తున్నాడని వాక్యం ద్వారా గ్రహించాం. నాకు సర్జరీ చేసి, లోహాలను, స్క్రూలను బిగించారు, వారు చూస్తున్నారు ఐతే స్వస్థతను ఇచ్చేది దేవుడే. కనుక మనందరికీ స్వస్థత లభిస్తుందనడం సరికాదు. ఒక వేల స్వస్థత లభిస్తే అది దేవుని కృప అనాల్సిందే.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:ఊ జాని. ఇప్పుడు మీకొక ప్రశ్న. విశ్వాసంతో ప్రార్ధించిన వారందరినీ దేవుడు నిజంగా బాగుచేస్తాడా అనేదే ముఖ్యమైన ప్రశ్న. స్వస్థత కోసం ప్రార్ధించిన ప్రతీ సారి స్వస్థపరుస్తాడా? అద్భుత రీతిగా స్వస్థపర్చడానికే ఆయన ప్రాధాన్యత నిస్తాడా? ఇక్కడొక సమస్య ఉన్నది. మీకు స్వస్థత దొరకడం లేదంటే మీలో తగిన విశ్వాసం లేదని లేక మీ జీవితంలో ఎవరికీ తెలియని రహస్య పాపాలున్నాయనీ, నేడు క్రైస్తవ సంఘాలలో ఉన్న కొందరు వాదిస్తున్నారు. ఇదే కాకుండా దీనికి సంబంధించిన ఇతర వచనాల్ని చెప్పండి.

జోని ఎర్కసస్ తడ: మార్కు సువార్త మొదటి అధ్యాయం నా పరిస్థితిని గురించి నాకు స్పష్టంగా వివరించి చెప్పింది. కపెర్నహూములో, యేసు క్రీస్తు వ్యాధి గ్రస్తులనందరినీ బాగుచేస్తున్నాడు సాయంత్రం చీకటి పడింది. తర్వాత ప్రజలు ఇండ్లకు వెళ్ళిపోయారు. ఐతే మళ్ళీ ఉదయాన్నే లేచి ఏకాంత ప్రదేశంలో ఆయన

ప్రార్థిస్తున్నాడు. వెలుగు వచ్చిన తర్వాత ప్రజలు రోగులను తీసుకువచ్చి యేసుకోసం వెతుకుతున్నారు. సీమోను మరికొందరితో బయలుదేరి వెళ్లి ఆయన కోసం వెతుకుతున్నాడు. తర్వాత ఆయనను కనుగొని అందరు నీకోసం వెతుకుతున్నారని చెప్పాడు. కొండ క్రింద నీకోసం చాలా మంది వ్యాధిగ్రస్తులు కాచుకుని ఉన్నారని చెప్పాడు. ఐతే, 38 వ వచనంలో యేసు చెప్పిన మాట ఆశ్చర్యకరం, ఆయన కొండ క్రింద ప్రజల వైపు చూడకుండా, నేను సువార్త ప్రకటించేలా ఇతర సమీప గ్రామాలకు వెళదాం రండి. ఇందునిమితమే కదా, నేను బయలుదేరి వచ్చితినని వారితో చెప్పండి ఆశ్చర్యకరం.

దాన్ని చదివినప్పుడు, కేన్సర్, పక్షవాతం లాంటి రోగాలతో ఉన్నవారిని యేసు పట్టించుకోకుండా మాట్లాడుతున్నాడని మనం అనుకోకూడదని గ్రహించాను. వారి శారీరక సమస్యలపై యేసు క్రీస్తు దృష్టిని నిలపడం లేదు. సువార్తయే ఆయనకు ముఖ్యం. పాపం చంపుతుంది. నరకం వాస్తవం, దేవుడు కృపామయుడు నేను మిమ్మల్ని దేవుని రాజ్యంలోకి పంప గలనని యేసు చెప్పాడు. ఐతే సమస్యల పరిష్కారం కోసం ప్రజలు యేసు వద్దకు పరుగిడిన ప్రతిసారి, రక్షకుడు వారికి దూరంగా వెళ్ళిపోయాడు.

స్వస్థతలో యేసు దేనికి ప్రాధాన్యత నిస్తున్నాడనే విషయాన్ని నేను పరిశీలించాను. ఎందుకంటే అవిటి చేతులను బాగుచేసి, గుడ్డి కన్నులను తెరిచిన అదే యేసు క్రీస్తు నీ చెయ్యి పాపం చేస్తే నరకమని, కన్ను పాపం చేస్తే పెరికి వేయమని చెప్పాడు. ఎంత ఆశ్చర్యం. దీనిద్వారా యేసు దేనికి ప్రాధాన్యత నిస్తున్నాడో గ్రహించాను. యేసు నా జీవితాన్ని మరింతలోతుగా స్వస్థపరుస్తాడు. నాకాళ్ళకు, చేతులకు మాత్రమే స్వస్థత కాదు. హృదయానికి, ఆత్మకు కూడా స్వస్థత

నెమ్మదిగా కాలక్రమంలో నా సొంత పాపం నుండి నా మొదటి గర్వం నుండి, స్వార్థం నుండి కాపాడటమే దేవుని ప్రణాళిక అనే సంగతి గ్రహించాను. నేనేవరినని తెలిపేందుకు ఆయన కష్టాన్ని పరికరంగా వాడతాడు. మంచి

దానిని అనుకుంటాను కాని నేను పెద్దగా మంచిదాన్ని కాను. నేను నొక్కబడి సత్యాన్ని గ్రహించేలా దేవుడే కష్టాన్ని కలిగిస్తున్నాడు. నాలోని ఈ అసంతృప్తి, నిరాశా నిస్పృహలు, నాపైన నాకే చిరాకు ద్వేషం వంటి వన్ని ఇప్పుడు బైటకు వస్తున్నారు. చూడండి, మొదట వీటిలో నుండి నేను స్వస్థపడి విడుదల పొందాలి. కీర్తనలు 139 చెబుతున్న లోతైన స్వస్థత ఇదే. నికాయసకరమైన మార్గం నాయందున్నదేమో చూడుము.

నిజం చెబుతున్నాను. ఎవరైనా వచ్చి మేము మీ స్వస్థత కోసం ప్రార్థిస్తామంటే, నేనెన్నడూ నిరాకరించను. నా స్వస్థత కొరకైన ప్రజల ప్రార్థనల్ని సదా కోరుతున్నాను. ఐతే నేనిలా కోరతాను, "ప్రార్థించేందుకు ముందు నా ప్రార్థనా అవసరతల్ని చెబుతున్నాను. రేపు ఉదయం నేను లేచినపుడు ఇప్పుడున్న వైఫల్యంలో నిరాశలో నిద్ర లేవకూడదని ప్రార్థించండి. అందరూ నాపైనే దృష్టి నిలపాలని కోరుకో కూడదని, నేను సత్యాన్ని దాచకూడదని ప్రార్థించండి. అతి తెలివిగా మాట్లాడుతూ నా భర్త చేత పనులు చేయించుకోవడం మానుకోవాలని ప్రార్థించండి. మెచ్చుకోవాల్సిన వారిని మెచ్చుకుంటూ ఆమెప్పును నేనే తీసుకోకూడదని ప్రార్థించండి. ప్రార్థన నాలో ఉన్న ఇలాంటి లోపాలను నేను సరిచేసుకోవాలి. ఈ లోపాలను ఎంతగా సరిచేసుకుంటే, మళ్ళీ నడవడానికి నేనిచ్చే ముఖ్యత్వం అంతగా తగ్గుతుంది". జీవితంలో నడవడానికి మించిన మరింత ముఖ్యమైన విషయాలు చాలా ఉన్నాయి. వాటిల్లో ఒకటి దేవుణ్ణి ప్రేమించే హృదయాన్ని కలిగి ఉండటం. రక్షకున్ని తృప్తి పరిచే కోరికతో ఉండటం. ఇదే అసలైన స్వస్థత.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** __:మైకేల్, స్వస్థత కూడికలకు వెళ్ళిన కొందరిలో తగినంత విశ్వాసం లేనందున వారు స్వస్థపడలేదని ప్రసంగీకులు చెప్పడం మీరు వినే ఉంటారు. వారి జీవితాలలో ఇంకను మిగిలి ఉన్న రహస్య పాపాలను బట్టి వారికి స్వస్థత దొరక లేదంటారు. కొందరు విశ్వాసాన్ని వదిలి వెళ్ళారు. మరికొందరు

పూర్తిగా నిరాశా, వైఫల్యాలలోకి వెళ్ళిపోయారు. వారికి ప్రోత్సాహాన్నిచ్చి మరల ప్రభువు వద్దకు నడిపించే కొన్ని బైబిలు వచనాలను చూపించదలచాను.

రెండు ఉదాహరణలతో ప్రారంభించుకుందాం. మిషస్ పొలంలో పరిచార్య ముగించి మా నాన్న ఇంటికి వచ్చాడు. ఎంతో ఆరోగ్యంగా ఉండేవాడు. అనేక చోట్ల సువార్త కూడికలను, ఆరాధనల్ను నడిపిస్తూ ఉండేవాడు. డాక్టర్ వద్ద పరీక్ష చేయించుకున్నాడు. డాక్టర్ నా వద్దకు వచ్చి మీ నాన్న నెల రోజులే బ్రతుకుతాడు. మహా ఐతే మూడు నెలలు, మీరే అతనికి చెప్పండి" అన్నాడు. వ్యాధి నాన్న శరీరమంతా విస్తరించింది. నేనతడికి చెప్పి వీలునామా వ్రాసేందుకు సహాయపడ్డాను. మేము స్వస్థత కోసం ప్రార్థిస్తే దేవుడు నాన్నకు మరో పదేలిచ్చాడు. నా ప్రియ మిత్రుడు, ఈ మినిస్ట్రీలో నా సహ రచయితగా పాతికేళ్ళుగా ఉన్నాడు. మా ఉద్యోగస్తులందరికంటే అధిక విశ్వాసమున్న అతడికి కేన్సర్ వ్యాధి సోకింది. మా పాస్టర్, డీకనులు అందరూ సందర్శించారు. అందరం నూనె రాసి ప్రార్ధన చేశాం. దేవుడు తప్పక బాగుచేస్తాడు అనుకున్నాము కాని ఒక నెలలో చనిపోయాడు. మా అమ్మకు ALS వ్యాధి సోకింది. మేము ఆమె స్వస్థపడాలని ప్రార్థించాం. రెండేళ్లలో చనిపోయింది. ఒకరు బాగయ్యారు. ఇద్దరు చేనిపోయారు. దీన్ని గురించిన వచనాలున్నాయి. ఆ వచనాల్ని మీరు ప్రజలకు వివరించాలి. నచ్చిన వచనాన్ని.

అలాగే, పౌలు జీవితాన్ని మనము పలుమార్లు చర్చించాం. రెండవ కొరింథీ 11 లో తన జీవితాన్ని గురించి చెప్పి తన శరీరంలో ఒక ముళ్ళు ఉన్నదన్నాడు. "నాకు కలిగిన ప్రత్యక్షతలు విశేషముగా ఉన్నందున" – రెండవ కొరింథీ 12:7 లో చెబుతున్నాడు – నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున, నేను అత్యదికముగా హెచ్చిపోకుండు నిమిత్తము – ఇక్కడ కారణాన్ని చెబుతున్నాడు. నా ఆశీర్వాదాలను బట్టి గర్వించకుండా – నాకు శరీరములో ఒక ముళ్ళు నన్ను నలుగగొట్టుటకు సాతాను యొక్క దూతగా తన

శరీరములో ఉంచబడింది. ఆ ముల్లు తొలగిపోవాలని నేను ప్రభువును మూడుసార్లు వేడుకుంటిని. అందుకు నా కృప నీకు చాలును, నీ బలహీనతలో నా శక్తి పరిపూర్ణమగుచున్నది అన్నాడు. పౌలు సొంత మాటగా చెప్పాడు. కాగా, క్రీస్తు శక్తి నాలో నిలిచి ఉండేందుకు అపోస్తలులందరిలో గొప్ప అపోస్తలుడు ఇక్కడ కనిపిస్తున్నాడు. తన శరీరంలో ఏ వ్యాధి ఉన్నదో గాని, దేవుడు దాన్ని తొలగించనేలేదని వ్రాసాడు.

క్రొత్త నిబంధనలోని ఇతర హతసాక్షులను గమనిద్దాం. క్రీస్తు సువార్తను ప్రకటించిన స్తెఫను రాళ్ళతో కొట్టబడి చంపబడటం మనం చూస్తున్నాం. యాకోబు క్రూరంగా చంపబడ్డాడు. ఈ విశ్వాస వీరులను మనం చూస్తున్నాం. జాస్, నేను తరచుగా వీరిని గురించి ఆలోచిస్తుంటాను. ఆరోగ్యం ఐశ్వర్యాల సువార్తను ప్రకటిస్తున్న వీరితో దేవుడు ఏంచబుతాడో కదా. అని ఆలోచిస్తుంటాను. ఇది భయంకరమైన సంగతి, ఎందుకంటే మనం యోబు, పౌలు, యాకోబు, స్తెఫను లాంటి వ్యక్తుల్ని మరచిపోతున్నాం. తగినంత విశ్వాసముంటే చాలు, దేవుడు స్వస్థపరుస్తాడంటే పౌలుకు తగినంత విశ్వాసం లేదా? లోకానికి సువార్త ప్రకటించే పనిని దేవుడు పౌలుకు అప్పగించాడు. ఐనా దేవుడు ఈ భక్తుల శ్రమలను తగ్గించ లేదు.

మార్కు ఒకటవ అధ్యాయం గురించి జాని చెప్పిన మాటను చెబుతున్నాను. యేసు క్రీస్తు ఒకరిని స్వస్థ పరచినప్పుడు వారి ఆత్మీయ బలహీనతను శారీరకంగా స్వస్థ పరుస్తున్నాడు. మనం కేవలం, వ్యాధి, నొప్పి, కేన్సర్ నుండి స్వస్థతను, ఆత్మ పరంగా గుడ్డివాడవు, చెవిటి తనమంటే, ఆత్మ పరమైన వ్యాధులు అద్భుత రీతిలో శారీరకంగా బాగుచేయబడుతున్నాయి. క్రీస్తు మన ఆత్మల్ని స్వస్థపరుస్తాడు. కేవలం శరీర వ్యాధుల్ని మాత్రమే కాదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**ఊ. ఒక స్వస్థత కూడిక కాకుంటే మరొక స్వస్థత కూడికతో తాను బాగుపడాలనుకుంటూ జాని అనెక సభలకు వెళ్ళడం గుర్తోస్తున్నది. దీన్లో బాగుపడక పోతే మరొక సభకు

వెళ్ళడం. కేవలం ఒక్కసారి లేక రెండు సార్లు కాదు పౌలు ముమ్మారు స్వస్థత కోసం ప్రార్థించాడు. అదెక్కువ బాదిస్తున్నదేమో. ఐతే నా కృప నీకు చాలుననే జవాబు వచ్చింది, దాన్నతడంగీకరించాడు. పౌలుకు చాలినంత విశ్వాసం లేక పోవడం వలన కాదు. అతడిలో రహస్య పాపమున్నందు వలన కాదు గాని, పౌలు దీంతో కష్టపడాలనేది దేవుని చిత్తం. దీన్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం. మైకేల్, ఐతే బైబిలు దీన్నే చెబుతున్నది. పౌలు స్నేహితుడు త్రోఫీము గుర్తుకు వస్తున్నాడు. రోగియై యున్నాడు. అతడంటే ప్రేమ. స్వస్థపరచగలడు. పౌలు అతడికోసం ప్రార్థించి ఉంటాడు. అతణ్ణి మిలేతులో వదిలి వచ్చాడని బైబిలులో ఉన్నది. మీలో తగినంత విశ్వాసం లేదని బోధకులంటున్నారేమో. కాదు. 'దీనికొరకే నిన్ను ఎంపిక చేసాను, నా కృప నీకు చాలునని' దేవుడు చెబుతున్నాడేమో. జాని మీకు నచ్చిన ఒక వచనమున్నది 'యెహోవా యందు సంతోషించమని' ఆ వచనం చెబుతున్నది. దాన్ని వివరించండి.

**జోని ఎర్కసస్ తడ:** కీర్తనలు 32:4. "యెహోవా యందు సంతోషించుము ఆయన నీ హృదయ వాంచలను తీర్చును". జాస్, గతంలోలా నన్ను మళ్ళీ నా కాళ్ళపై నిలబెట్టు దేవా! నొప్పిని తీసెయ్యి, అనేదే నా హృదయ వాంచగా ఉండేది. ఎప్పుడూ నేను ఈ విధంగానే ప్రర్థిస్తుండేదాన్ని. ఆయన తొలగించలేదు. మరింత లోతుగా వెతికాను. దేన్ని వదిలిపేశాను? వాక్యంలో నేను దేన్ని గమనించాలి? వాక్యంలో లోతుకు వెళ్ళే కొద్దీ దేవుని హృదయం తెలిసింది. సిలువ మ్రానుపైన కళ్ళకు చేతులకు చీలలు కొట్టబడి ప్రేలాడుతూ, నావలెనే తీవ్రమైన బాధలో ఉన్న యేసు ప్రేమతో, కరుణతో నావైపు చూసినప్పుడు నే మరలా ఆయనను ప్రేమించసాగాను.

క్రీస్తు వ్యక్తిత్వంలోని ఈ భాగాన్ని, నాలాగే ఎంతో దుఃఖాన్ని భరించిన ఈయన్ను అర్థం చేసుకోగానే, ఆయన్ను మరింతగా ప్రేమించ సాగాను. ఆయన వాంఛలే నా వాంఛలుగా మారాయి. త్వరలోనే నేను నాకాళ్ళపై నిల్చోవాలని అనుకోవడం కాక, దేవుని తృప్తి పరచేందుకు ప్రయత్నించసాగాను. ఆయన దేన్ని

కోరుతున్నాడు? సువార్త ప్రకటించబడాలని కోరుతున్నాడు. దేవుని రాజ్యం విస్తరించాలని, నాస్తికులుగా ఉన్న ప్రజల హృదయాలలో దేవుని జండా పాతబడాలని కోరుతున్నాడు. దాన్నే ఆయన కోరుతున్నాడు.

ఎందుకు దేవుడు మనల్ని త్వరగా స్వస్థపరచడు? ఎందుకంటే, మనకు త్వరగా స్వస్థతలభిస్తే దేవుణ్ణి త్వరగా మర్చిపోతాం. దేవుని అవసరముండదు. ఐతే, బాధల్లో వ్యాధులలో ఉన్నప్పుడు ఉదయాన్నే లేచి, “దేవా! కాపాడమని ప్రార్ధిస్తాం”. కష్టాలలో, వ్యాదులలో “దేవా! నా సొంత బలంతో ఈ పని చెయ్యలేను. సహాయపడమని కోరాలి” సహాయపడతాడు. శారీరక స్వస్థతనివ్వకపోవడానికి ఇదొక కారణమేమో! ఎందుకంటే ఆయన మన ఆత్మీయ నేత్రాలను, వినపడని చెవులను తెరిచి, మన కుంటి ఆత్మీయ పాదాలను నూతన మార్గంలో నడిపించాలని ఆశిస్తున్నాడు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**ఇప్పుడొక చివరి ప్రశ్న. రెండేళ్లు ఎవరైనా దేవుని గురించి చెబితే మీకేమాత్రం నచ్చేది కాదు. ప్రార్థించినా స్వస్థత పొందని అనేకులు విశ్వాసాన్ని వదిలేశారు. ఇలాంటి ప్రేక్షకులకు మీరు ఇవ్వదలచిన సలహా ఏమిటి?

**జోని ఎర్క్సన్ తడ:** చూడండి, ఏడ్చే వారితో ఏడవమని బైబిలు చెబుతున్నది. మీ దుఃఖాన్ని గ్రహించగల వ్యక్తి స్వస్థత లభించలేదనే నిరాశను అర్థం చేసుకోగల వ్యక్తి ఎవరైనా ఉంటే, ఆయన క్రీస్తు ఒక్కడే. మన రక్షకుడు మనవలెనే అన్ని విషయాలలో శోధింపబడి శ్రమపడినాడనే సంగతిని గ్రహించాలి. ఆయన తన సంతోషాన్ని మీలో నింపాలని ఆశిస్తున్నాడు. అది తరగని సంతోషం, అద్భుతమైన సమాధానం శరీర ప్రకారమైన స్వస్థత పొందటం కన్నా, రెండు కాళ్ళతో నడవటం కన్నా, చేతుల్ని వాడడం కన్నా, ఆయన్ను సేవించడం మేలు. దేవుడెంత మంచివాడు. యేసు గొప్ప సంతోషానివ్వగలడు. శారీరక స్వస్థత లభించక పోయినా యేసుకు స్నేహితులంగా ఉండటం మేలు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:ఈ గిన్నె నావద్ద నుండి తొలగించమన్న యేసుకు వీలుకాదని దేవుడు చెప్పాడు. మనందరి అదృష్టం, యేసు దేవుని చిత్తాన్ని నెరవేర్చాడు.

జోని ఎర్కసన్ తడ: నిజమే.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:సరే, శారీరక స్వస్థత కంటే మించిన సంగతులున్నాయి. వచ్చే వారం వాటిల్లో కొన్నిటిని గురించి చర్చించబోతున్నాం. తీవ్రమైన వ్యాధుల లోను, పరిస్థితుల లోను చిక్కుకున్న వారు తాము దేవునికి ఇప్పటికీ ముఖ్యమైన వారమని ఎలా గుర్తించగలరు? వారి జీవితాల కోక అర్థమున్నదని వారి కష్టాన్ని దేవుడు చూచి, నిత్య ప్రతిఫలాన్నిస్తాడని ఎలా గుర్తిస్తారు? మీ ఇద్దరి వద్ద అధ్భుతమైన కథలున్నాయి, రోగాలతో చనిపోయే స్థితికి వచ్చిన ప్రజలు, నొప్పిని భరించలేక ఆత్మ హత్య చేసుకుందామని అనుకుంటున్నారు. అలాంటి వారి జీవితాల్ని కూడా దేవుడు అర్భుతంగా వాడుకోగలడని చెప్పారు. వారిని కూడా దేవుడు వాడుకున్నాడు. ఇది చాలా ఇ- గొప్ప సమాచారం. ప్రజలారా! వచ్చేవారం తప్పక చూడండి.

*****

మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి

"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**